

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 8 అక్టోబర్ 2025 4 పేజీలు






# అందరి చూపు నేటి తీర్పు పైనే



- ఎన్నికలు నిర్వహిస్తారా.. లేదా..?
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం అభ్యర్థుల పాట్లు
- అప్పుల ఊబిలోకి గ్రామస్థాయి నాయకులు
- ఆస్తులు అమ్ముకుంటూ హోదా కోసం పోరాటం
- ఓటర్ల అంచనాలే నాయకుల కష్టాలకు కారణం

2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని జీఓ 9ని విడుదల చేసింది. రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు కల్పించ లేదంటూ కొందరు బీసీ రిజర్వేషన్లపై హై కోర్టుకు వెళ్లారు.దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం గవర్నర్ వద్ద అసెంబ్లీ ఆమోదించిన బిల్లు పెండింగ్‌లో ఉంటే జివో ఎలా విడుదల చేస్తారంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. గవర్నర్‌ను ఒప్పించి రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలంటూ హైకోర్టు ఈ నెల 8వతేదీకి వాయిదా వేసింది. దీంతో ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా లేదా అంటూ ప్రశ్నించుకోవడం చర్చనీయాంశమైంది. ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది నేటి హైకోర్టు తీర్పుతో తేలుతుంది.

## రోడ్లపై కూరగాయల విక్రయం..

- వాహన రాకపోకలకు భారీ అవరోధం, స్థానికులు ఆందోళన.
- మార్కెట్ రోడ్, బస్‌స్టాండ్ సమీపంలో రోడ్డు మధ్యలో కూరగాయల విక్రయం..
- రాజంపేట పంచాయతీ, ట్రాఫిక్ అధికారులు విస్మరించడం వల్ల సమస్య..
- వ్యాపారులు రోడ్డు మధ్య అమ్మకం కొనసాగిస్తే పర్యావరణం కలుషితం



సూర్య రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలో రోడ్లపై కూరగాయలు విక్రయించడం సర్వసాధారణంగా మారిపోయింది. ముఖ్యంగా మార్కెట్ రోడ్, బస్‌స్టాండ్ సమీపంలో రోజూ సాయంత్రం రోడ్డుపై కూరగాయలు, పండ్లు విక్రయిస్తున్న వ్యాపారులు వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు. వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు (మిగతా 2లో)

## కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కజరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి ని ఖండించిన బార్ అసోసియేషన్

**- విధులను బహిష్కరించిన న్యాయవాదులు**

**సూర్య కామారెడ్డి టౌన్**

భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బిఆర్ గవయ్ పై యత్నన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై దాడియే అని నంద రమేష్ అధ్యక్షులు అన్నారు.బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు ఒక సనాతన వాది కోర్ట్ హాల్ లో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి యత్నిఒచడం అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అపోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆ దాడి స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు.భారత రాజ్యాంగపై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నాం అని అన్నారు.నంద రమేష్ అధ్యక్షులు బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్టు




ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతన వాది కోర్టు హాల్లో న్యాయమూర్తులు అందరూ చూస్తుండగా దాడికి యత్నించ్చాడు అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ విధులు బహిష్కరించడం జరిగింది. ఆ దాడి స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు భారత రాజ్యాంగం పై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. రాజ్యాంగం కొనసాగిస్తున్న కొన్ని పార్టీలు సంస్థలు భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అమలు చేయడం వారికి ఇష్టం లేనట్టుగా ఈ చర్య మరోసారి రుజువు చేసింది. కావున సనాతనవద దుష్టశక్తులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజలందరికీ ఈ సందర్భంగా కోరుతున్నాము ఈ రోజు జిల్లాలోని కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ సీనియర్ నాయకులు జగన్నాథం , శంకర్ రెడ్డి , వెంకట్రామిరెడ్డి , క్యాతం సిద్ధిరాములు , ఆజాద్ , మురళి , సురేందర్ రెడ్డి , గోవిందరావు , వేణుగోపాల్ వేణుప్రసాద్ , అన్సర్ అలీ , బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సి.జె.ఐ బి ఆర్ గవాయ్ మీద దాడికి నిరసన కార్యక్రమం

**- అంబేద్కర్ జిల్లా ఉపాధ్యక్షుడు అట్కారి బబ్లు...!**

**- ప్రధాన కార్యదర్శి కుసలకంటి సాయిలు..!**

**సూర్య ఎల్లారెడ్డి**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి మీద జరిగిన దాడి పై అంబేద్కర్ సంఘం , దళిత,బహుజన, సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ అంబెడ్కర్ చౌరస్తా వద్ద జిల్లా ఉపాధ్యక్షుడు అట్కారి బబ్లు, ప్రధాన కార్యదర్శి కుశల కంటి సాయిలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో అంబెడ్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అట్కారి బబ్లు , కుశలకంటి సాయిలు, మాట్లాడుతూ సిజెఐ గవాయ్ పై కిశోర్ రాకేష్ అనే సీనియర్ న్యాయవాది దాడి నీ ఖండిస్తున్నట్లు తెలిపారు ఒక అత్యున్నత హోదాలో ఉన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి ఈ దేశ రాజ్యాంగనికే మాయని మచ్చగా అభివర్ణించారు. ఎస్సీ ఎస్టీలు అత్యున్నత స్థాయిలో ఉండడాన్ని ఓర్వలేకనే ఇలాంటి వారు కొందరు ఈ దాడులు చేస్తున్నారు. ఇలాంటి దాడులు దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలు, బహుజనులు,ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి. దీనిని మేము ముక్తకంఠంగా ఖండిస్తూ ఒక పిరికి పందా చర్యగా భావిస్తున్నామని దీన్ని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బహుజన సంఘాలు ఖండించాల్సిన అవసరం ఉందని కోరారు ఇది రాజ్యాంగం మీథ దళితుల మీద జరుగుతున్నటువంటి దాడిగా భావిస్తున్నాము. కిషోర్ రాకేష్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు ఒక్కరి మీద జరిగిన దాడిగా కాకుండా తమ అందరి మీద జరిగిన వ్యక్తిగత దాడిగా భావించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏల్లుబాబు, డివిజన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సాయిలు మండల ప్రధాన కార్యదర్శి కుసులకంటి సాయిలు, మండల కోశాధికారి,మొగులయ్య,సాతేల్లి సాయిలు అడవి లింగాల శ్రీను,రాజు,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో మాల్ తుమ్మెదలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- ఏపిఎం రామ్ నారాయణ గౌడ్**

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



జిల్లా కలెక్టర్ ఆదేశనుసారముగా ఖరీఫ్ సీజన్ లో భాగంగా మండలంలోని మాల్ తుమ్మెద గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించడం జరిగిందని ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకం 2,389 రూపాయలు, కామన్ రకం 2,369 ఉంటుందని తెలిపారు. వరి ధాన్యం రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఐకెపి ఆధ్వర్యంలో జరిగిన కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వివో అధ్యక్షురాలు సత్యమ్మ ,వివో కార్యదర్శి యశోద,గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, ఐకెపి సీసీ నారాయణ, వివో ఏ లు రాజు, హేమలత, బుక్ కీపర్ యేవన్, గ్రామ రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ లో చోటుచేసుకున్న సంఘటనకు ఎల్లారెడ్డి కోర్టు న్యాయవాదుల నిరసన

**ఎల్లారెడ్డి**



సోమవారం సుప్రీం కోర్ట్ లో చోటు చేసుకున్న సంఘటనకు నిరసనగా ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు మంగళవారం,ఎల్లారెడ్డి కోర్టు లో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ రావ్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు భంగం కలిగించే చర్యలను ఏ మాత్రం సహించబోమని న్యాయవాదులు ఏకగ్రీవంగా ప్రకటించారు. న్యాయవాదుల హక్కులు, న్యాయస్థానాల గౌరవం కాపాడటంలో బార్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కోర్టుల గౌరవాన్ని కాపాడుకోవడం సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యత అని, సుప్రీం కోర్ట్‌లో జరిగిన సంఘటన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ రావు, న్యాయవాదులు పద్మ పండరి, సతీష్, నామ శ్రీకాంత్, నాగం సాయిబాబా, నామ శ్రీనివాస్ రావు, రేపు అడ్వకేట్ నవీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 45 మంది మహిళల ఆరోగ్య పరీక్షలు

**సూర్య రాజంపేట**



రాజంపేట పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్య మహిళా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 45 మంది మహిళలు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను వివరించారు. వారికి అవసరమైన ల్యాబ్ రక్తపరీక్షలు నిర్వహించి, 32 మంది మహిళలకు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మొహమ్మద్ మంజూర్, గంగమణి, హెల్త్ ఎడ్యుకేటర్ భీమ్, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కోట దుర్గమ్మ ఆలయంలో అన్నదానం

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని కోటగల్లీలో వెలసిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో ప్రతి నెల నిర్వహించే అన్నదాతా కార్యక్రమం మంగళ వారం ఘనంగా జరిగింది.ఈనెల అన్నదాతగా పాత రాజేశ్వరి బాలకృష్ణ దంపతులు నిలిచారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేయగా,పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవారి దర్శనంచేసుకు న్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడు తూ,భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవ కృపను పొందా లని సూచిం చారు.సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిం చడం ద్వారా సమాజంలో సాత్వికత, ఐక్యత పెంపొందుతుందని అన్నారు. అన్నదాతగా ఉన్న పాత రాజేశ్వరి బాలకృష్ణ దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు,కమిటీ సభ్యులు అన్నదాత కు ధన్యవాదాలు తెలిపారు.

## కాళేశ్వరం పనులు పూర్తి చేయాలి

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ మంచిప్ప ప్రాంతంలో నిలిచిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు 21 ప్యాకేజ్ పనులు సకాలంలో పూర్తి చేసి నియోజకవర్గం లోని 84 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఏ ఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గు ఎర్రన్న డిమాండ్ చేశారు. మోపాల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మాట్లాడారు అనంతరం తహసీల్దార్ రేఖకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చిన్నయ్య, నర్సయ్య, గంగాధర్, భూజేందర్, సాయిలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోరె శ్రీనివాస్ రసాయన శాస్త్రంలో " సింథసిస్ ఆఫ్ బైనరీ అండ్ టర్నరీ మెటల్ కాంప్లెక్సీస్ ఫ్రమ్ ఎన్ మిథైల్ బెంజైల్ ఎమీన్ – స్పెక్ట్రల్ , డిఎన్ఏ ఇంటరాక్షన్, బయాలజికల్, కెనెటిక్ అండ్ డాకింగ్ స్టడీస్ " అనే అంశంపై ప్రొఫెసర్ పి సరితా రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకుగాను, ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, బోధన మరియు బోధనేతర సిబ్బంది, అధ్యాపకుడిని అభినందించారు.

## రెడ్డి సంఘ అధ్యక్షుడిని సన్మానించిన సదాశివ్ మహంతప్ప

**సూర్య- బిక్కనూర్**



మండల నూతన రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా నియమితులైన కుంట లింగారెడ్డిని మంగళవారం మండల కేంద్ర శివారు లోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయ పీఠాధిపతి సదాశివ్ మహంతప్ప శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘ అభివృద్ధికి కృషిచేసి మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు యాదిరెడ్డి, గణేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పడమటి రవి, నాగర్తి మల్లేష్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఫిట్‌నెస్ లేకుండా వాహనాలను నడపరాదు

**- ఎంవిఐ శంకర్**

**సూర్య- బిక్కనూర్**




ఫిట్‌నెస్ లేని వాహనాలను నడపరాదని, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శంకర్ చెప్పారు. మంగళవారం మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారిపై సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పరిమితికి మించి అధిక లోడుతో వెళుతున్న వాహనాలకు జరిమానాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ మోటార్ వెహికల్ చట్టం నిబంధనలను పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు

## క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

**సూర్య- బిక్కనూర్**



గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి వారిని ప్రోత్సహించాలని, మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ పీఠాధిపతి సదాశివ్ మహంత్ చెప్పారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన విద్యార్థినీలు నందిని, మధుప్రియలు హైదరాబాదులో నిర్వహించిన పరుగు పందెం పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరుగు పందెం కోచ్ దేవుని భరత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ను అడ్డుకుంటే ఖబడ్దార్

**- బీసీ సంక్షేమ సంఘం నాయకులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారి వైఖరి నీ నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం రోజున పూలే విగ్రహం వద్ద జిల్లా బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడానికి కారణం బిజెపి పార్టీఏనని సుప్రీంకోర్టు తీర్పుతో నైనా రేపు సాయంత్రం లోగా బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకపోతే రాష్ట్ర గవర్నర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రిజర్వేషన్లు అడ్డుకునే రెడ్ల ఆదిపత్యాన్ని బీసీల



పోరాటంతో న్యాయం వచ్చేవరకు పోరాడుతామన్నారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నాలను ఇప్పటికైనా విరమించుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులైన రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదని బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని సుప్రీంకోర్టులో వారు వేసిన పిటిషన్ కోర్టు డిస్మిస్ చేయడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి పార్టీ మొదటి నుండి రెండు నాలుకల దూరం వివరిస్తుందని ఇప్పటికైనా బీసీలకు న్యాయం చేయాలని అన్నారు అసెంబ్లీలో మద్దతు ఇచ్చినట్టు ఇచ్చి చట్టం ఆమోదం పొందే విషయంలో కనీసం ప్రయత్నించకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని వారన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్ల పెంపుకు అండగా నిలబడి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోహనా చారి నాయకులు అబ్దుల్ అజీజ్ కొత్తపల్లి మల్లన్న పట్టణ అధ్యక్షులు నరసయ్య సహాయ కార్యదర్శి రాజలింగం ఉపాధ్యక్షులు సాయ గౌడ్ దయాకర్ వినోద్ రాజేందర్ రాజయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాసహ చట్టం 2005 20వ వార్షిక వారోత్సవాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లాలోనిసదాశివ నగర్ మండలంలోని తెలంగాణ ప్రభుత్వ మోడల్ పాఠశాల, కళాశాలలో నిర్వహించడం జరిగినది... ఈరోజు సదాశినగర్ మండలంలోని తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ కళాశాలలో సమాచార హక్కు చట్టం 2005 20వ వార్షిక వారోత్సవాలను మంగళ వారం రోజున ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ సహ చట్టం పరిరక్షణ కమిటీ ఎం.ఏ.సలీం పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, బాల కార్మిక హక్కు చట్టం, బాల్య వివాహాల నివారణకు చట్టం, మొదలగు వారికి గురించి అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో సదాశినగర్ ఎమ్మార్వో ఏ. సత్యనారాయణ ఎస్సై పుష్ప రాజ్ ఎస్సై - 2 మాజీద్ కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, జిల్లా సలహాదారులు రాజేశ్వర్,, సహచట పరిరక్షణ కమిటీ జిల్లా సలహాదారులు మఠం విజయ్ కుమార్, ప్రతినిధులు ఈక శ్రీనివాసరావు, సాయిరాం, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్లు ఎం.ఎ సలీం రాష్ట్ర డైరెక్టర్ పరిరక్షణ కమిటీ తెలంగాణ సలీం రాష్ట్ర డైరెక్టర్ పరిరక్షణ కమిటీ తెలంగాణ

## నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం సీఎంను కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

**- భారీ వరదలకు అతలాకుతమైన ఎల్లారెడ్డి నియోజకవర్గం కు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వినతి**

**సూర్యఎల్లారెడ్డి**



మంగళవారం ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి,కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, మరమ్మతు పనుల పురోగతి గురించి ఎమ్మెల్యే మదన్మోహన్ వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా వాటిని తక్షణమే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ,ని అభ్యర్థించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు.అదనపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు.. వంటి అంశాలపై కూడా సవివరంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని హామీ,ఇచ్చినట్లు, ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన జుంభారత్ శ్యాం మరణించడంతో వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రశాంత్ అన్న యువసేన సభ్యులు వారి కుటుంబానికి అందజేశా రు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్నవారికి చేదోడు వాదోడు గా ప్రశాంత్ రెడ్డి సైన్యం ఎప్పుడు ముందుంటుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగుల్ల రాములు, ప్రతాప్, సత్యం, శ్రీనివాస్, నవీన్, అశోక్ ,హరీష్,ఉన్నారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మంగళవారం కలిశారు. త్వరలో జరగనున్నస్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగాజుక్కల్ నియోజకవర్గ ంలోని పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి కి వివరించినట్లు ఆయన తెలిపారు. తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలపడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, కార్యక్రమాలు చేపడుతూ ఉండడంతో ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపానన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని తెలపడం జరిగిందన్నారు. వరదల సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా శ్రమించి ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారని తెలిపారు జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు, సహాయ సహకారాలు అందిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు అన్నారు.

## రైతులకు సేవలందించేది సహకార సంఘమే

**-నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్**

**సూర్యలింగంపేట్**



గ్రామీణ ప్రాంతంలో రైతులకు సేవలందించేది సహకార సంఘమేనని నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్ అన్నారు.ఆయన అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలోని సహకార సంఘం బ్యాంకును సందర్శించి బ్యాంకు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘం బ్యాంక్ గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులతో ముడిపడి ఉన్నదని పేర్కొన్నారు.సహకార సంఘం స్థాపించబడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది అంటే అది రైతుల కృషే అన్నారు. రైతులు తమ సొమ్ము,డబ్బులను భద్రపరచు కోవడానికి కోపరేటివ్ బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలన్నారు.లావాదేవిలు చేసుకుంటూ సహకార బ్యాంకు బలోపేతానికి రైతులు కృషి చేయాలని సూచించారు. పర్యావరణం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణకు అధికారి నాగభూషణం వందే,ఎన్డిసిసి బ్యాంక్ డిజీఎం లింబాద్రి,ఎఫ్ఎల్సి ప్రమోద్,బ్యాంకు,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో సమస్య ఉన్నచో ఫిర్యాదు చేయవచ్చు

**- సూపర్నెంట్ వెంకటేశ్వర్**

**సూర్య కామారెడ్డి టౌన్**



జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు రోగులకు ఎక్కడ ఏ మూలన గాని ఏ విభాగంలో కానీ సమస్యలు ఉన్నచో ఆసుపత్రిలో మరియు ముఖ్యంగా అవుట్ పేషంట్ విభాగంలో సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని , ఫిర్యాదు చేయొచ్చు అని పత్రికా మూకంగా కామారెడ్డి హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## రాకేష్ కిషోర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**సూర్య కమ్మర్ పల్లి**



భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై సోమవారం దాడికి యత్నించిన సుప్రీం కోర్ట్ న్యాయవాది రాకేష్ కిషోర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని ,బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి శాశ్వతంగా సభ్యత్వం రద్దు చేయాలని కమ్మర్ పల్లి మండల అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడమంటే దేశ ప్రజాస్వామ్యం పై ,భారత రాజ్యాంగం పై దాడి చేయడమే,కావున తక్షణమే రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్రియాశీలక కార్యవర్గ సభ్యులు కొంటికంటి నరేందర్ ,పాలేపు రాజేశ్వర్,రామాంజనేయులు మండల అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**సూర్య బాన్సువాడ రూరల్**




రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని జిల్లా డిసిఓ రామ్మోహన్‌రావు సూచించారు.మంగళవారం బాన్సువాడ లో వరి ధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభానికి ముందుగా అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల పరిధిలోని పీఏసీఎస్ కార్యదర్శులు, సిబ్బంది, ట్యాబ్ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రేడ్ 'ఏ' రకం వరికి క్వింటాల్‌కు రూ. 2389, సాధారణ రకం వరికి రూ. 2369 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. ధాన్యం తూకం, రవాణా, చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఇబ్బందులు రానీయకుండా తక్షణమే కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్, క్లస్టర్ అధికారి కవిత, సీనియర్ ఇన్స్పెక్టర్లు నర్సింహులు, నాగరాజు, సాయినాథ్, సృజన్, అలీమొద్దీన్, సొసైటీ కార్యదర్శులు జకీర్ హుస్సేన్, విట్ఠల్, శ్రీనివాస్, భూమయ్య, వెంకట్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై

**సూర్య నిజాంసాగర్**




సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు. నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలోసోమవారం రాత్రి కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు, మూఢనమ్మకాల గురించి పాటల రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పి బ్యాంకు వివరాలను అడిగిన, ఓటీపీలు అడిగిన చెప్పవద్దు అన్నారు. డ్రగ్స్, గంజాయిలను వాడవద్దని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ గంజాయిలను విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీస్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని సమాచారాన్ని ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.మూఢ నమ్మకాలను నమ్మవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు, కానిస్టేబుల్ రాజు, కళా బృందం సభ్యులు రామంచ తిరుపతి, శేషారావు, ప్రభాకర్, సాయిలు లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి సన్మానం

**సూర్య,బీర్కూర్**



ఇటీవల ప్రకటించినటువంటి ఎంబిబిఎస్ ఫలితాలలో మిర్జాపూర్ గ్రామానికి చెందిన కందకుల మనోజ్ అనే విద్యార్థికి ఎంబిబిఎస్ లో ఫ్రీ సీటు రావడంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి శాలువాతో సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతలే రమేష్ మాట్లాడుతూ ఎంబిబిఎస్ లో ఫ్రీ సీటు సాధించడం గొప్ప విషయం అని, కష్టపడి చదివి తల్లిదండ్రులకు పేరు నిలబెట్టే విధంగా ముందుకు సాగాలని, కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల విట్టల్, గాలయ్య, రషీద్, కిషోర్, సంతోష్ ,కార్తీక్ తదితరులు ఉన్నారు.